విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల సోమవారం 12 ఆగస్టు 2024 పేజీలు : 4 వెల : 2.00


## ఉక్రెయిన్ రాజధానిపై రష్యా దాడి...



**మన వార్త** ఉక్రెయిన్ రాజధాని మేయర్, సైనిక పరిపాలన అధికారులు ఆదివారం తెల్లవారుజామున రష్యా కీవ్‌పై వైమానిక దాడిని ప్రారంభించిందని చెప్పారు.దాడులను అడ్డుకునేందుకు నగర శివార్లలో వాయు రక్షణ వ్యవస్థలను మోహరించారు. కీవ్ మేయర్ విటాలి క్లిట్స్కో టెలిగ్రామ్ మెసేజింగ్ యాప్‌లో ఎయిర్ డిఫెన్స్ యూనిట్లు పని చేస్తున్నాయని.. వైమానిక దాడుల హెచ్చరికలు అమలులో ఉన్నాయని రాశారు. రెండు పేలుళ్ల శబ్దాలు వినిపించాయని, వాయు రక్షణ విభాగాలు పనిచేస్తున్నట్లు అనిపించిందని సాక్షులు తెలిపారు. ఈ దాడిలో ఏదైనా నష్టం జరిగిందా లేదా గాయాలు అయ్యాయా అనేది వెంటనే స్పష్టంగా తెలియలేదు. రష్యా బాలిస్టిక్ క్షిపణుల నుండి రాజధానికి ముప్పు పొంచి ఉందని కీవ్ మిలిటరీ అడ్మినిస్ట్రేషన్ హెడ్ సెర్హి పాప్కో టెలిగ్రామ్‌లో తెలిపారు. కీవ్, దాని పరిసర ప్రాంతం మొత్తం తూర్పు ఉక్రెయిన్ వైమానిక దాడుల హెచ్చరికలో ఉన్నాయని ఉక్రేనియన్ వైమానిక దళం తెలిపింది.రష్యా శనివారం సరిహద్దు ప్రాంతంలో భద్రతను పెంచడానికి ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌ను ప్రకటించింది. ఈ వారం ఉక్రేనియన్ దాడి రష్యన్ దళాలను ఆశ్చర్యపరిచింది. రెండున్నర సంవత్సరాల యుద్ధంలో దాని సైనిక బలహీనతలను బహిర్గతం చేసింది. కుర్స్క్ ప్రాంతంలో పోరాటం కొనసాగిందని, థర్మోబారిక్ బాంబుల వాడకంతో సహా మిలటరీ వైమానిక దాడులు చేసిందని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉక్రెయిన్ సరిహద్దులో ఉన్న కుర్స్క్, పొరుగున ఉన్న బెల్గోరోడ్, బ్రయాన్స్క్ ప్రాంతాల కోసం ప్రకటించిన చర్యలు ప్రభుత్వం నివాసితులను మార్చడానికి, టెలిఫోన్ కమ్యూనికేషన్లను నియంత్రించడానికి.. వాహనాలను స్వాధీనం చేసుకోవడానికి అనుమతిస్తాయి. మంగళవారం ప్రారంభమైన ఈ దాడి యుద్ధంలో అతిపెద్ద క్రాస్-బోర్డర్ ఆపరేషన్.. ఈ పోరాటం ఉక్రెయిన్ దాటి వ్యాపించవచ్చని ఆందోళన వ్యక్తం చేసింది.రష్యన్ దళాలు పొరుగున ఉన్న బెలారస్‌లో మోహరించబడ్డాయి కానీ ఉక్రెయిన్‌లో పోరాడటానికి తమ దళాలను పంపలేదు. బెలారసియన్ ప్రెసిడెంట్ అలెగ్జాండర్ లుకాషెంకో శనివారం మాట్లాడుతూ తమ వైమానిక రక్షణ వ్యవస్థలు బెలారసియన్ భూభాగం మీదుగా ఎగురుతున్న ఉక్రెయిన్ నుండి ప్రయోగించిన వస్తువులను కూల్చివేసినట్లు చెప్పారు. ఉక్రెయిన్‌కు ఇది ఎందుకు అవసరమో నాకు అర్థం కావడం లేదని లుకాషెంకో అన్నారు. ఎలాంటి రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసినా ప్రతిస్పందిస్తామని వారికి స్పష్టం చేశారు.

## మల్లారెడ్డి యూనివర్శిటీలో స్టూడెంట్స్ ఆందోళన




**మన వార్త** మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్శిటీ యాజమాన్యం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని ఎన్ఎస్ యూఐ, ఏబీవీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రెండు రోజుల కింద అగ్రికల్చర్ బీఎస్సీ ఫస్ట్ ఇయర్ స్టూడెంట్ అరుణ్ కుమార్ ఎగ్జామ్ హాల్‌లో చనిపోవడానికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమంటూ శనివారం ఆందోళనకు దిగారు. యాజమాన్యం యూనివర్సిటీలో అంబులెన్స్ సౌకర్యం కల్పించకపోవడంతో అరుణ్ చనిపోయాడని ఆరోపించారు. అంబులెన్స్ ఉంటే బతికేవాడని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యూనివర్సిటీలోని ఫర్నిచర్ ధ్వంసం చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

## తరంగ్ శక్తి యుద్ధ విన్యాసాలు





**మన వార్త** త్రివిధ దళాల సమన్వయంతో భాగస్వామ్య దేశాల మధ్య పరస్పర సహకారం మరింత పెంపొందేలా తరంగ్ శక్తి యుద్ధ విన్యాసాలు ఆగస్టు 6 నుంచి తమిళనాడులోని సూలూరులో జరుగుతున్నాయి. భారత వాయుసేన, ఆర్మీ, నేవీ కలిసి నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ విన్యాసాలకు 51 దేశాలకు ఆహ్వానం పంపించగా 30కి పైగా దేశాలు హాజరయ్యాయి. మొదటి దశ విన్యాసాలు...ఆగస్టు 6 నుంచి 14 వరకు తమిళనాడులో జరిగే ఈ విన్యాసాలకు భారత నౌకాదళం ప్రాతినిధ్యం వహిస్తున్నది. తూర్పు నౌకాదళం ఆధ్వర్యంలో జరిగే విన్యాసాల్లో యుద్ధ నౌకలపై హెలికాప్టర్ల ల్యాండింగ్, ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్లపై మిగ్-29, రాఫెల్ యుద్ధ విమానాల ల్యాండింగ్, ఫైరింగ్ తదితర విన్యాసాలు నిర్వహిస్తున్నది. రాజస్థాన్ లోని జోధ్ పూర్ లో రెండో దశ విన్యాసాలు ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 12 వరకు జరగనున్నాయి. భారత త్రివిధ దళాల అధిపతులతోపాటు జర్మనీ, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్ , కెన్యా, జపాన్, నేపాల్, గినియాకు చెందిన చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్, చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

## ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి
## విద్యార్థులు డిఫెన్స్ రంగాన్ని ఎంచుకోవడం గొప్ప విషయం




**మన వార్త** విద్యార్థులు ఆర్మీ, నేవీ,ఎయిర్ ఫోర్స్ వంటి ఉద్యోగాల కోసం డిఫెన్స్ రంగాన్ని ఎంచుకోవడం చాలా గర్వంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.ఆదివారం కరీంనగర్ రేకుర్తిలోని ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ, జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ లో పని చేయడమంటే దేశానికి సేవ చేయడమే నన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, నైతిక విలువలు పెంచుతూ క్రమశిక్షణను అలవర్చుతూ అత్యున్నతంగా తీర్చిదిద్దుతున్న ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. గత ఏడేళ్లలో ఈ అకాడమీ నుంచి దాదాపు రెండు వేల మంది విద్యార్థులు ఆర్మీ,నేవీ,ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాలకు ఎంపికయ్యారంటే ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. ఎంతో నిబద్ధతతో, పట్టుదలతో శిక్షణనిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఢిల్లీ ఢిఫెన్స్ అకాడమీ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. టెన్త్, ఇంటర్మీడియట్ విద్యార్థతతోనే డిఫెన్స్ ఉద్యోగాలు సాధించాలనే తపనతో చిన్న వయసులోనే డిఫెన్స్ శిక్షణ అకాడమీలో చేరి పట్టుదలతో శ్రమిస్తున్న విద్యార్థులందరికి అన్నగా ఆశీర్వదిస్తున్న అన్నారు. దేశం కోసం సేవ చేయాలని మిమ్మల్ని ఇక్కడికి పంపిన మీ తల్లిదండ్రులు నిజమైన దేశభక్తులన్నారు. జవాన్ కావాలని కలలుకంటున్న మీరంతా శిక్షణను పూర్తి చేసి లక్ష్యాన్ని సాధించాలే..తప్ప మధ్యలో పారిపోకుండా మీ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆయన కోరారు. అనంతరం అకాడమీ చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని పెట్టుకుని డిఫెన్స్ రంగంలో ఉద్యోగాలు సాధించాలన్నారు. మొదటి సంవత్సరం లో జాయిన్ అయిన విద్యార్థులు సీనియర్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని చదువులో పోటీ పడలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ప్రధానంగా విద్యార్థినిలు జవాన్ వేషధారణలో విన్యాసాలు చేస్తూ జాతీయ జెండాతో దేశ భక్తిని చాటుకున్నారు.


## గురుకులంలో పాములు కలకలం




**మన వార్త** జగిత్యాల జిల్లా పెద్దపూర్ గురుకులంలో పాములు కలకలం సృష్టించాయి. పారిశుద్ధ్య పనులు చేపట్టిన కార్మికులకు పదుల సంఖ్యలో పాములు కనిపించడంతో భయాందోళనకు గురయ్యారు. పెద్దపూర్ గురుకులంలో 12 రోజుల్లోనే ఇద్దరు స్టూడెంట్లు చనిపోవడం, మరో నలుగురు అస్వస్థతకు గురయ్యారు. దీంతో స్పందించిన ఆఫీసర్లు స్కూల్ ఆవరణలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఇందులో భాగంగా పాత షెడ్‌లు, పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగిస్తున్నారు. ఈ క్రమంలో ఆయా ప్రాంతాల్లో రెండు పుట్టలు, అందులో పాములు కనిపించడంతో ఆందోళనకు గురయ్యారు. నాలుగు పాములను చంపేయగా మిగతావి పొదల్లోకి వెళ్లిపోయాయి. దీన్ని బట్టి ఇటీవల స్టూడెంట్ల మరణం, అస్వస్థతకు పాములే కారణమై ఉంటాయన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## సిరిసిల్లలో అరుదైన ఖనిజ సంపద...



**మన వార్త** సాగునీటి వనరులు, ఇసుక రీచ్‌లు ఉన్న రాజన్న సిరిసిల్ల జిల్లా అరుదైన ఖనిజ సంపదకు కేంద్ర బిందువు కానున్నది.తాజాగా ఈ సంపద వెలుగు చూడటంతో రాష్ట్ర గనుల శాఖ మరింత పరిశోధన దిశగా అడుగులు వేస్తున్నది. కొత్తగా వేస్తున్న కొత్తపల్లి-మనోహరాబాద్ రైలు మార్గం తవ్వకాల్లో ఈ ఖనిజ సంపద బయటకు రావడంతో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సర్వే చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరింది. కేసీఆర్ కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయం లో కార్మిక క్షేత్రమైన సిరిసిల్ల, ధార్మిక క్షేత్రమైన వేములవాడ ప్రజల కోరిక మేరకు కొత్తపల్లి- మనోహరాబాద్ రైల్వేలైన్ మంజూరు చేయించారు. మనోహరాబాద్ నుంచి సిద్దిపేట వరకు లైన్ పూర్తి కావడంతో సిద్దిపేట నుంచి సిరిసిల్ల వరకు మట్టి నమూనాలను సేకరించి పరీక్షించారు.అందులో అత్యంత అరుదైన ఖనిజ సంపద ఉన్నట్టు గుర్తించిన అధికారులు లోతైన పరిశోధన మొదలుపెట్టారు. రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో ఖనిజ సంపద ఉన్నట్టు గుర్తించిన గనుల శాఖ కేంద్రానికి నివేదికలు పంపించినట్టు తెలిసింది. సిరిసిల్ల జిల్లాలో ఈ ఖనిజ సంపద 562.47 చదరపు కిలోమీటర్లు ఉండగా, సిద్దిపేట జిల్లాలో మరికొంత భాగం ఉన్నట్టు గనుల శాఖ అధికారులు తెలిపారు. అందులో 15 రకాల లాంథనైడ్స్ ఉండగా, స్కాండియం, వైట్రియం ఖనిజాలు ఉన్నట్టు వారు పేర్కొన్నారు. కిలో రూ.32వేలకుపైగా విలువ చేసే వైట్రియం ప్రధానమైనది కావడంతో మరింతగా పరిశోధనలు చేసేందుకు గనుల శాఖ సన్నద్ధమవుతున్నది. సిద్దిపేట జిల్లా విఠలాపురం, సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలోని పెద్దలింగాపూర్, బస్వాపూర్, లక్ష్మీపూర్ గుట్టల్లోనూ పరిశోధనలు చేస్తే ఇంకా అరుదైన ఖనిజ సంపద బయటపడే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

## ప్రమాదకరంగా మారిన బోయిన్పల్లి లో కల్వర్టు రోడు



**-మండల ఆర్ అండ్ బి శాఖ అధికారులు పూర్తిగా విఫలమైనారు.**

**బోయిన్పల్లి ఆగస్టు 11 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రమైనటువంటి పెట్రోల్ పంపు శివారులో బోయిన్పల్లి నుంచి కొదురుపాక వెళ్లే మెయిన్ రహదారి ఊరు చివర కల్వర్టుకు సమీపంలో ఈ రోడ్డు పెద్ద ఎత్తున గుంతలు పడడం వల్ల ద్విచక్ర వాహనదారులు, మరియు భారీ వాహనాలకు ప్రమాదకరంగా మారి ప్రాణాలు పోయే పరిస్థితి ఉన్న కూడా ఈ అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టు చోద్యం చూస్తున్నట్టుగా ఉన్నారు దీనికి నిదర్శనమే ఈ గుంతల రోడ్డు. నిత్యం ఈ రహదారి వెంబడా వాహనాల రాకపోకలు సాగిస్తుంటాయి. మరి ప్రమాదం జరుగుతే ప్రాణాలు పోతే మరి ఎవరు బాధ్యత తీసుకుంటారు అని చెప్పి సందర్భంగా మండల సిపిఎం పార్టీ శాఖ తరపున ఈ ప్రభుత్వ అధికార యంత్రంగాని విమర్శించడం జరుగుతుంది. మరి సమస్య అనేది పేపర్లో ఎక్కుతే గాని స్పందిస్తారా మీరు. ప్రతిరోజు వారి బాధ్యతను వారు సక్రమంగా నిర్వహిస్తే ఎక్కడ రోడ్లు డ్యామేజ్ అయినవి పర్యవేక్షణ చేసుకుంటూ పోతే మరమ్మత్తులు చేపడితే ప్రమాదాలు జరగకుండా నివారించునులమవుతాం కాబట్టి ఇప్పటికైనా స్పందించి యుద్ధ ప్రాతిపదికన ఎక్కడైతే డ్యామేజీలు ఉన్నాయో మరమత్తులు చేపట్టవలసిందిగా మండల సిపిఎం పార్టీ పక్షాన పత్రిక ముఖంగా గురజాల శ్రీధర్ డిమాండ్ చేయడం జరుగుతుంది.

## నక్కవాగుపై స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**-హన్మాజీపేటలో బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలన...**

**-వెంటనే తాత్కాలికంగా మట్టి రోడ్డు వేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశం...**

**వేములవాడ, ఆగస్టు 11 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలోని నక్కవాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను అటువైపుగా ఓ కార్యక్రమానికి వెళుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాసేపు ఆగి స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు కొట్టుకుపోవడంతో చుట్టుపక్కల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక నాయకులతో కలిసి చర్చించారు. వెంటనే కాంట్రాక్టర్ కు ఫోన్ చేసి బ్రిడ్జి నిర్మాణ పనుల పక్కన వేసిన మట్టి రోడ్డు కొట్టుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అదే స్థానంలో పైపులైన్ల సహాయంతో మట్టి రోడ్డు వేసి ప్రజల ఇబ్బందులను తీర్చాలని విప్ కోరారు. దీంతో ఆది ఆదేశాలతో స్థానిక గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల వాహనదారుల సమస్య తీరనుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## రాజన్న ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా భక్తుల సందడి



**వేములవాడ ఆగస్టు 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం రోజున అత్యధిక సంఖ్యలో భక్తులు రాజన్నను దర్శించుకోవడం జరిగింది. రాజన్న దర్శనానికి వేకువజామునే బారులు తీరిన భక్తులు భక్తులు అత్యధిక సంఖ్యలో ఉన్నందున ఆర్జిత సేవలు రద్దు చేయడం జరిగింది.

## రాజన్న ఆలయ నిత్యాన్నదాన సత్రంను ఆకస్మిక తనిఖీ



**వేములవాడ ఆగస్టు 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

రాజన్న భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన సత్రం ను ఈఓ వినోద్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి భక్తుల కు పెట్టె వంటకాలను పరిశీలించారు అనంతరం భక్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భక్తుల కు రుచికరమైన మరియు శుచికరమైన భోజన ప్రసాదాన్ని అందించాలి అని నిత్యాన్నదాన సత్రం ఇంచార్జి కు ఆదేశించారు. విరివెంట ఆలయ ఉద్యోగులు ఎన్. రాజేందర్ శ్రీనివాస్ లు ఉన్నారు.

## చేపూరి బ్రదర్స్ సూపర్ మార్కెట్ ను సందర్శించిన చల్మెడ లక్ష్మీ నరసింహారావు.....



**వేములవాడ ఆగస్టు 11 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ వీధిలో నూతనంగా ఏర్పాటుచేసిన సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా చల్మెడ కి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం చల్మెడ మాట్లాడుతూ చేపూరి బ్రదర్స్ గణేష్, రమేష్ లు వేములవాడ పట్టణ వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చిన సూపర్ మార్కెట్ వ్యాపారం బాగుండి గొప్ప విజయాలు అందుకోవాలని వారికి మన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన అన్నారు. సూపర్ మార్కెట్ ను సందర్శించిన చల్మెడ కు చేపూరి బ్రదర్ ఘనంగా శాలువతో సత్కరించి సన్మానించారు. వారి వెంట పట్టణ కౌన్సిలర్ నరాల శేఖర్, కొండ కనకయ్య, నిమ్మశెట్టి విజయ్, సీనియర్ నాయకులు పోలాస నరేందర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, గోస్కుల రవి, ఈర్లపల్లి రాజు కేందే గంగాధర్, గజ్జల రమేష్, మైలారం రాము, పోతు అనిల్ కుమార్, రఫిక్, ఉమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో 49వ రోజు అన్నదాన కార్యక్రమం




**వేములవాడ, ఆగస్టు 11 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈ రోజు 49వ రోజు మహక్షారా గారి జన్మదినాన్ని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు అందించిన మరియు గజ్జల హర్షిత గారి కుటుంబ సభ్యులు అందించిన సహకారంతో మరియు సంవత్సర దాతలు తోట లక్ష్మి, పబ్బ విశాల పూర్ణిమ, కూరగాయల శన్రాయ్ మౌర్య, గార్ల, మరియు శాశ్వత దాతలు నగుబోతు రవీందర్ జ్యోతి (భాను ఏజెన్సీస్)వారి సహాయంతో ఈ రోజు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పార్కింగ్ స్థలంలో 80మంది అన్నర్థులకు పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు చితపంటి బాలకిషన్, గారు అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ఇంకా అభివృద్ధి చేయుటకు గాను ఇతర సేవ కార్యక్రమాలకు గాను మీ వంతు సహాయ సహకారాలు అందించాలనుకునేవారు ట్రస్టు నెంబర్ 8919376459,ను సంప్రదించాల్సిదిగా కోరారు, ఇట్టి సేవ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు చింతపంటి బాలకిషన్, తోట రాము, తోట రాజేష్,బల్గురి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి హన్మంతరావు ను కలిసిన గాడిపల్లి అనూప్



**గజ్వేల్ ఆగస్టు 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ తనయుడు కాంగ్రెస్ యువ నాయకుడు గాడిపల్లి అనూప్ జన్మదినం సందర్భంగా ఆదివారం హైదారాబాద్ లో మైనంపల్లి హన్మంతరావు ను మర్యాద పూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ యువ నాయకుడు అనూప్ కు మంచి రాజకీయ భవిషత్తు ఉందని తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న అనూప్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని అన్నారు, అనంతరం అనూప్ మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది అని వారు ఎంతో ఆప్యాయంగా పలకరించి నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అని అన్నారు,ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఫారూక్ జానీ, తీగుల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## అన్నదాతలుగా మహమ్మద్ రఫీక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు




**-1204 రోజులుగా పేదలకు అన్నార్తులకు అన్నదానం..**

**-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్...**

**వేములవాడ, ఆగస్టు 11 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1204 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ భీమేశ్వర, రాజన్న ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని , అన్నదాతలుగా,మహమ్మద్ రఫీక్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, వేములవాడ దంపతులు, కుంభం పద్మ సత్తయ్య దంపతులు, మీడియా మిత్రుడు సిరిసిల్ల వాస్తవ్యులు ఎల్లె రాజేంద్రప్రసాద్ వాణి దంపతులు ,శాశ్వత దాతలుగా,జువ్వాడి స్నేహలత వెంకటేశ్వర రావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందే వారు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నంది సాయి కుమార్, గొండ ప్రసాద్, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికీ రేషన్ కార్డులతో సంబంధం లేకుండా రుణమాఫీ చేయాలి



**-బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి: బోడ తిరుపతి రెడ్డి**

**శంకరపట్నం,ఆగస్ట్ 11(మన వార్త ప్రతినిధి)**


రైతులందరికీ రేషన్ కార్డులతో సంబంధం లేకుండా వెంటనే రుణమాఫీ పూర్తి చేయాలని శంకరపట్నం మండల బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బోడ తిరుపతి రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్ కార్డు లేదని,ఫ్యామిలీ గ్రూపింగ్ లేదని,ఐటి హోల్డర్ అని ప్రభుత్వ ఉద్యోగులని రకరకాల కారణాలు చూపుతూ ఇంకా 50 శాతం మంది రుణాలు పెండింగ్ లోనే పెట్టారని తిరుపతి రెడ్డి ఆరోపించారు. రైతులందరికీ రుణాలు మాఫీ చేసి సీఎం రేవంత్ రెడ్డి మానవత్వం చాటుకోవాలని పేర్కొన్నారు. రైతులను గోస పెట్టిన ఏ ప్రభుత్వానికి మంచిది కాదని ఆయన హితవు పలికారు. కొత్త పింఛన్లు ఇప్పటివరకు దరఖాస్తు తీసుకోలేదని పెంచిన రూ .4000 పింఛన్ ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు. ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం పేద ప్రజలు అనేక సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారని వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాకాలం రైతుబంధు రైతు భరోసా పేరిట జూలై మాసంలో ఇవ్వాల్సి ఉన్న నేటికీ ఇవ్వలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పై అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కార్మికురాలి మరణానికి కారణమైన మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 11 ( మన వార్త ప్రతినిధి)**
కొత్తగూడెంలి మున్సిపాలిటీలోని 8వ వార్డులో పని చేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికురాలు బత్తుల ఓదెమ్మ మరణానికి మున్సిపల్ అధికారులే కారణమని వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్,సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం అఖిలపక్షం ఆధ్వర్యంలో మరణించిన బాధితురాలి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలనే డిమాండ్ తో ఆసుపత్రి శవ పరీక్ష విభాగం (పోస్ట్ మార్టం రూమ్) ముందు బైఠాయించి నిరసన చేపట్టారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఘటన జరిగిన వెంటనే మున్సిపల్ అధికారులు సరిగా స్పందించలేదని వైద్యం అందించడంలో నిర్లక్ష్యం జరిగిందని ఆరోపించారు.ప్రాణాంతక మందు తాగినప్పుడు 24 గంటలైనా అత్యవసర విభాగంలో వెంటిలేటర్ పై ఉంచాలని కానీ ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటిలేటర్ సౌకర్యం లేకపోయినా మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు తరలించకుండా అక్కడే అత్యవసర విభాగం నుండి జనరల్ వార్డుకు తరలించి అక్కడ వైద్యం చేయడం వల్లనే ఈ ఘటన జరిగిందని పేర్కొన్నారు.ఇప్పటికే మున్సిపాలిటీలో ఇది రెండో ఘటన అని అయినప్పటికీ మున్సిపల్ అధికారుల పనితీరులో ఏ మాత్రం మార్పు రావడంలేదని కార్మికులకు రక్షణ సౌకర్యాలు వారి భద్రత పర్యవేక్షణలో అనేక లోపాలు ఉన్నాయని వారు విమర్శించారు.ఇలాంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా ప్రభుత్వం,జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.మృతురాలి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం,ఎక్స్గ్రేషియా ప్రకటించి వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికుల రక్షణ,భద్రత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మున్సిపాలిటీ కమిషనర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో లిబహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి,మృతురాలి కుమార్తెలు సరోజ,నాగలక్ష్మీ,ఉషా,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## వధూవరులను ఆశీర్వదించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 11 (మన వార్త ప్రతినిధి )**
హనుమకొండ హరిత హోటల్ వేదికగా ఎన్ఎఫ్ఐ డబ్ల్యు నాయకురాలు జ్యోతి–రాజమౌళి ప్రధమ పుత్రిక ఆదర్శ వివాహ వేదికకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్ ఎంపీ కడియం కావ్య సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్ల వెంకటరెడ్డి, ఈ టి నరసింహ,తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, పశ్య పద్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి విజయ సారథి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి చయ దేవి,ఉన్నారు

## ఖమ్మంలో ఫేక్ ఫుడ్ ఇన్ స్పెక్టర్ల అరెస్ట్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 11 మన వార్త ప్రతినిధి**
ఖమ్మం నగరంలోని కింగ్ దర్బార్ హోటల్ లో ఆకస్మిక తనిఖీకుళ్లిపోయిన మాంసం, కాలం చెల్లిన నిత్యావసర సరుకులు వినియోగిస్తున్నారంటూ హోటల్ యజమానిపై ఫైర్ప్రజారోగ్యంతో చెలగాటమాడితే సహించేది లేదని మండిపాటుబెంబేలిత్తిన హోటల్ యజమానిమీహోటల్ నిర్వహణలో లోపాలు ఉన్నాయని హైదరాబాద్ నుంచి తమను ఆకస్మిక విచారణ చేయమని చెప్పిన కేటుగాళ్లువిచారణ నివేదిక అనుకూలంగా ఇవ్వాలంటే రెండులక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ?మ్మం జిల్లా కలెక్టర్ సీసీ, జిల్లా ఫుడ్ ఇన్ స్పెక్టర్ కు తలా యాభైవేలు ఇవ్వాల్సి ఉంటుందన్న ఫేక్ ఫుడ్ ఇన్ స్పెక్టర్లుఅనుమానం వచ్చిన హోటల్ యజమాని స్థానిక ఫుడ్ ఇన్ స్పెక్టర్ కు ఫోన్ కాల్ ద్వారా సమాచారంతమ శాఖ నుంచి జిల్లాలో ఆకస్మిక తనిఖీలు ఏమీ లేవని స్పష్టం చేసిన జిల్లా స్థాయి ఆహార తనిఖీ అధికారి కిరణ్ కుమార్కేటుగాళ్లను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసిన హోటల్ యజమాని జుబేర్ ఖాన్అందిన సమాచారంతో రంగంలోకి దిగి నలుగురు కేటుగాళ్లను అరెస్ట్ చేసిన ఖమ్మం అర్బన్ పోలీసులుఅరెస్టయిన నిందితులు గతంలోనూ ఇలాంటి దాడులకు పాల్పడి ఉంటారని భావిస్తున్న పోలీసులు.

## మాజీ మంత్రి మల్లారెడ్డి యూనివర్సిటీలో ఉద్రికత్త..



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, ఆగస్టు 12, (మనవార్త)**
బీఆర్ఎస్ మాజీ మంత్రి మల్లారెడ్డికి సంబంధించిన మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీ లో శనివారం ఉద్రిక్తత నెలకొంది. రెండు రోజుల కిందట ఒక విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. దీనిపై విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. ఎన్ఎస్ యూఐ, ఏబీవీపీ, విద్యార్థి సంఘాలు కాలేజీలోకి ప్రవేశించి నిరసనలు తెలిపారు. విద్యార్థి మరణంపై కాలేజీ యాజమాన్యం స్పందించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ ఫర్నీచర్, అద్దాలు ధ్వంసం చేశారు. తరగతులు బహిష్కరించిన విద్యార్థులు విద్యార్థులు తరగతులను బహిష్కరించి మైదానంలో బైఠాయించారు. విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాలేజీ వద్దకు చేరుకున్న పేట్ బాషీరాబాద్ పోలీసులు విద్యార్థి సంఘ నేతలను మందలించే ప్రయత్నం చేశారు. ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

# ఆదర్శ వివాహాలతోనే సామాజిక పరివర్తన



**హనుమకొండ ఆగస్టు 11(మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్ ):** ఆదర్శ వివాహాలతోనే సమాజంలో సామాజిక పరివర్తన సాధ్యమని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ లో తెలంగాణ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి – రాజమౌళి కూతురు అపూర్వ–శ్రీధర్ ల ఆదర్శ వివాహం జరిగింది. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి సమక్షంలో నిర్వహించిన ఈ వివాహ కార్యక్రమంలో కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పరస్పరం అవగాహన, గౌరవంతో యువతీ యువకులు కలిసి వివాహ బంధంతో జీవించాలని సూచించారు. పిల్లల సంతోషమే తల్లిదండ్రులకు ముఖ్యం అని, తాను తన తల్లిదండ్రుల సమ్మతితోనే ఆదర్శ వివాహం చేసుకున్నానని చెప్పారు. పెండ్లి ఎంత గొప్పగా జరిగిందనేది ముఖ్యం కాదని, వారు జీవితంలో ఎంత సఖ్యతతో కలిసి ముందుకు సాగుతున్నారనేదే ముఖ్యమని అన్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించాలి..



**జమ్మికుంట, ఆగస్టు11( మన వార్త ప్రతినిధి):**
ఈ నెల 18వ తారీఖున జరిగే సర్వాయి పాపన్న 374 వ జయంతి గ్రామ,గ్రామాన వాడవాడల ఘనంగా నిర్వహించాలని సర్వాయి పాపన్న కీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పూదరి విజయ్ పిలుపునిచ్చారు.జమ్మికుంట పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రాజమల్లు గౌడ్ పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ బడుగు,బలహీనుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న అని అలాంటి వ్యక్తి జన్మదిన ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు.రానున్న రోజుల్లో గీత కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వానికి తమ సమస్యలను తెలుపుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు మూటబోతుల దేవేందర్ గౌడ్,గౌడ సంఘం సీనియర్ నాయకులు బుర్ర నర్సయ్య గౌడ్,పూదరి శ్రీనివాస్ గౌడ్,మోతుకూరి శ్రీనివాస్ గౌడ్,దాసరి రామ్మూర్తి గౌడ్,దొమ్మటి రాజు గౌడ్,శ్రీపతి సురేష్ గౌడ్,పచ్చమట్ల మొగిలి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఏనుగు సుదర్శన్ రెడ్డి



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, ఆగస్టు 12, (మనవార్త)**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ చౌదరిగూడ గ్రామంలో శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం విజయపురి కాలనీ లో గణపతి, ఆంజనేయ స్వామి వారి విగ్రహాన్ని కాలనీ పెద్దల సమక్షంలో ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వైయస్సార్ మాట్లాడుతూ దాతల సహకారంతో గుడి అభివృద్ధి చేస్తున్న%శీ%దుకు అభినందనలు తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణకు దేవాలయాల అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ బుచ్చి రెడ్డి, నాయకులు వెంకటేష్, దర్మకర్తలు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ గా పోటీ చేస్తున్న యూత్ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 11 (మన వార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం ఈ నెల అనగా జులై 14వ తేదీన సెప్టెంబర్ 14వ తేది వరకు యూత్ కాంగ్రెస్ ఎన్నికలు జరుగుతున్నాయి. నిను గులాం మతీన్ కొత్తగూడెం నియోజకవర్గ వాసినీ యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ గా పోటీ చేస్తున్నాను కావున యూత్ నాయకులు నన్ను ఆదరించి మి అమూల్యమైన ఓటు నాకు వేయాలని కోరుతున్నాను నిను కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పది సంవత్సరాలుగా పార్టీ కోసం అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలు మీద పోరాటం చేశాను అదే విధంగా విద్యార్థుల కోసం వారి సమస్యల పరిష్కారంలో కృషి చేసాను,ఎవరికి ఏమైనా సమస్య వచ్చిన వారికి అండగా నిలిచాను,మొదటి నుండి కూడా కాంగ్రెస్ పార్టీ మీద అభిమానంతో అధికారంలో లేకపోయినా అధికార పార్టీ వారు ఎన్ని ఇబ్బందులు పెట్టిన పార్టీని నమ్ముకుని నిలిచానని,వరంగల్ లో రాహుల్ గాంధీ రైతు గర్జన సభకు భారీ యువతను తీసుకొని వెళ్ళి సభ విజయవంతం అవడంతో నిను ఒక్కడిని అయ్యాను,అదే విధంగా రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి చేసిన పాదయాత్రలో నిను నాతో పాటు భారీగా యూత్ కూడా పాల్గొనడం జరిగింది,అదే విధంగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అత్యధిక సభ్యత్వాలు చేసినందుకు రేవంత్ రెడ్డి ప్రశంస పత్రం కూడా అందించారు. కేవలం కాంగ్రెస్ పార్టీ అంటే నాకు ఇష్టం అభిమానం,యువత ఆలోచన చేయండి మీకు ప్రతి సమస్యలో తోడుగా ఉంట మీకు అండగా నిలుస్తూ నన్ను ఆదరించండి,కరోనా కాలంలో ఎందరికో అండగా నిలిచాడు నిత్యావసర సరుకుల పంపిణీ చేయడం లో కీలక పాత్ర పోషించాడు.

## తంజీముల్ మజీద్ కమిటీ చైర్మన్ గా సయ్యద్ మతిన్ ఘన విజయం



**గజ్వేల్ ఆగస్టు 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
ప్రతిష్టాత్మకంగా జరిగిన గజ్వేల్ పట్టణ తంజీముల్ మజీద్ కమిటీ ఎన్నికల్లో సయ్యద్ మతీన్ ఘనవిజయం సాధించారు. గత వారం రోజులుగా స్థానిక సంస్థల ఎన్నికలను తనదన్నే రీతిలో అభ్యర్థులు విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించారు. కాగా ఆదివారం పట్టణ పాత మజీద్ వద్ద పోలింగ్ నిర్వహించగా, మజీద్ కమిటీ అధ్యక్షునిగా సయ్యద్ మతిన్ 1143 ఓట్లు సాధించి గెలుపొందారు. ఈ ఎన్నికల్లో సయ్యద్ మతిన్ , హైదర్ ఎక్బాల్ లు పోటీ పడ్డారు. మొత్తం 1203 ఓట్లకు గాను, సయ్యద్ మతిన్ ఆటో గుర్తుకు 1143 ఓట్లు పడ్డాయి. సమీప ప్రత్యర్థి హైదర్ ఎగ్బాల్ కు 54 ఓట్లు రాగా, 6 ఓట్లు చెల్లనివిగా ఎన్నికల అధికారులు గుర్తించారు. కాగా మజీద్ కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైన సయ్యద్ మతిన్ మాట్లాడుతూ తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ మైనారిటీ ముస్లింల సంక్షేమానికి కృషి చేయనుండగా, వివిధ మజీద్ లలో అసంపూర్తి పనులను పూర్తి చేస్తానని, అంతే కాకుండా సీఎం రేవంత్ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి సహకారంతో పేద ముస్లిం సోదరుల ఆర్థికకాభివృద్ధికి హామీ ఇచ్చారు. అనంతరం ఆయనను మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మజీద్ కమిటీ మాజీ చైర్మన్లు సాజిద్ బేగ్, సయ్యద్ యూసుపొద్దీన్, జాఫర్ ఖాన్, నాయకులు జహీర్, రియాజ్, గౌసుద్దీన్, సమీర్, సర్దార్ ఖాన్, ఆరిఫ్, వజీర్ ఖాన్, శివారెడ్డి, రాములు గౌడ్, సందీప్ రెడ్డి, మోహన్ తదితరులు ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

## నూతన వధూవరుణ ఆశీర్వదించిన మంత్రి పొన్నం,ప్రణవ్..



**జమ్మికుంట, ఆగస్టు 11( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి కుమార్తె వివాహం హనుమకొండలో జరగగా రాష్ట్ర బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు చక్కటి దంపత్యాన్ని కొనసాగించాలని,జీవితంలో మరింత ముందుకు వెళ్లాలని వారు ఆకాక్షించారు.

## ఆల్ ఇండియా బంజారా సేవ అధ్యక్షులుగా భూక్య భాస్కర్ నియామకం..




**సిరిసిల్ల ఆగస్టు 11 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రెసిడెంట్ గా నియమితులైన భూక్య భాస్కర్ నాయక్ కి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర అధ్యక్షులు సభవత్ రాజు నాయక్ %డ% రాష్ట్ర జనరల్ సెక్రటరీ రవీందర్ నాయక్ రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ ఇందల్ రాథోడ్ కిప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా భూక్య భాస్కర్ నాయక్ మాట్లాడుతూ నా పైన నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు సభావాత్ రాజు నాయక్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ బాధ్యత నాకు మరింత సేవ చేసే అవకాశం కల్పించిన సభవత్ రాజు నాయక్ కి రుణపడి ఉంటా అన్నారు. బంజారాలకు ఏ సమస్య వచ్చినా కచ్చితంగా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పనిచేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా సభవత్ రాజు నాయక్ మాట్లాడుతూ. భూక్యా భాస్కర్ నాయక్ గత కొద్ది సంవత్సరాలుగా సిరిసిల్ల ప్రాంతంలో బంజారాలకు ఏ సమస్య వచ్చినా సమస్యను పరిష్కారం చూపేవారు వారిపై నమ్మకంతో ఈ పదవి ఇవ్వడం జరిగింది.

## రేషన్ బియ్యం పట్టివేత..



**జమ్మికుంట, ఆగస్టు11( మన వార్త ప్రతినిధి )**
జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామంలో ఆదివారం రోజు ఉదయం సుమారు 11. 00 గంటల ప్రాంతంలో కానిస్టేబుల్ షణ్ముఖరావు, హోంగార్డు సతీష్ లు గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమాన స్పదంగా బండారి స్వామి తండ్రి పేరు రాజయ్య,గ్రామం వంగర , రేవెల్లి కుమార్ ఓదెల మండలం పోత్కాపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు తమ ద్విచక్ర వాహనంపై బియ్యం మూటలు వేసుకుని రావడం చూసి అతనిని ప్రశ్నించగా తాను గ్రామాలలో రేషన్ బియ్యం కొనుగోలు చేసి ఇక్కడ ఒకచోట నిలువ చేసుకున్నామని తెలుపగా ఆ స్థలానికి వెళ్లి వారు అక్రమంగా నిల్వ ఉంచిన 14 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు.

## క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వం



**మన వార్త** ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమా క్లైమాక్స్ కి. సంబంధించిన ఒక అప్డేట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇప్పటికే ఈ సినిమాలో. జాతర ఫైట్ మీద భారీ అంచనాలు ఉన్నాయి. అయితే తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో. మరొక అద్భుతమైన యాక్షన్ ఎపిసోడ్ కూడా ఉందని తెలుస్తోంది. ఈ మధ్యనే చిత్ర బృందం ట్విట్టర్ ద్వారా షూటింగ్ అప్డేట్ ఇచ్చారు. పుష్ప ది రూల్.. సినిమాకి సంబంధించి ఒక అదిరిపోయే యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు.అది క్లైమాక్స్ ఫైట్ అని కూడా క్లారిటీ ఇచ్చారు. ఇక సినిమాలో హెలికాప్టర్లతో. ఒక మంచి సీన్ ఉంటుంది అని.. అది సినిమాకే అతిపెద్ద హైలైట్ గా ఉండబోతోంది అని తెలుస్తోంది. క్లైమాక్స్ లో రానున్న ఈ సీక్వెన్స్ లో.సుకుమార్ స్టైల్ కనిపిస్తుందని. జాతర పైకి కన్నా ఇది ఇంకా హైలెట్ గా నిలుస్తుంది. అని వినికిడి.ది రూల్ సినిమా మీద మాత్రం.. అంచనాలు రోజు రోజుకి పెరుగుతూ వస్తున్నాయి. రష్మిక మందన్న ఈ సినిమాలో హీరోయిన్ గా కనిపించనుంది. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన పాటలు.. సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి.

## కలలతో ప్రజలను చైతన్యం చేస్తున్న జాతీయ కళాకారుడు దమ్మాల శ్రీనివాస్




**మంచిర్యాల్ ఆగస్టు 11 ( మన వార్త ప్రతినిధి)** పట్టణంలోని రెండో జనుకు చెందిన జాతీయ కళాకారుడు దమ్మాల శ్రీనివాస్ కు ఆదివారం గోదావరిఖని లో తార ఆర్ట్స్ అకాడమీ వారు నల్ల వజ్రం కీర్తి పురస్కారం అవార్డును ప్రధానం చేశారు.ఎన్టీపీసీ లోని ఆడిటోరియంలో జరిగిన ఈ అవార్డుల ప్రధానంలో నిర్వాహకులతో పాటు రామగుండం ఏసిపి తిరుపతి చేతుల మీదుగా శ్రీనివాస్ ఈ అవార్డును అందుకున్నారు. సింగరేణిలో మూడున్నర దశాబ్దాలు పాటు కార్మికునిగా పనిచేసిన శ్రీనివాస్ సింగరేణి కమ్యూనికేషన్ సెల్ లో ప్రధాన కళాకారుడిగా పని చేశారు. గనులలో ప్రమాదాల నివారణ ధూమపానం మద్యపానం చెడు అలవాట్ల వల్ల జరిగే నష్టాలపై తన కలలను ప్రదర్శించాడు. కలలతో సింగరేణి కార్మికుల చైతన్యం చేయడంతో పాటు సమస్త అభివృద్ధికి పాటుపడ్డారు. సింగరేణి తో పాటు రాష్ట్రస్థాయి సాంస్కృత పోటీల్లో అనేక అవార్డులను కూడా అందుకున్నాడు. సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతంలో శ్రీనివాస్ ను జూనియర్ గద్దర్ అని కూడా పిలుస్తూ ఉంటారు. ప్రజా సమస్యలపై స్పందించే కళాకారుడిగా శ్రీనివాస్ కు ఈ ప్రాంతంలో మంచి పేరు ఉంది. ప్రజాహితమే లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి ఈ కళాకారుని సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు. ప్రస్తుతం దమ్మాల శ్రీనివాస్ ఈటీవీ జబర్దస్త్ సోలో కూడా తన నటనతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను ఆకట్టుకు ఉంటున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అవార్డు బాధ్యతలు పెంచిందని పేర్కొన్నారు కల కల కోసం కాదు ప్రజల కోసమే అనే సూత్రాన్ని పాటిస్తూ ప్రాణం ఉన్నంతవరకు సామాజిక ఉద్యమాలతో ముందుకు సాగుతూనే ఉంటానని తెలిపారు. ఇలాంటి అవార్డులు కళాకారుల కు బాధ్యతలు పెంచుతాయని తెలిపారు. ఈ అవార్డుతో సత్కరించిన తారాడ్స్ వారికి రుణపడి ఉంటాను అని పేర్కొన్నారు.

## జీవీఆర్ కరాటే విద్యార్థులకు బంగారు పథకాల పంట




డీజీపీ డాక్టర్ సౌమ్య మిశ్రా నేషనల్ కరాటే ఛాంపియన్ విజేతలకు అభినందనలు


**హైద్రాబాద్, ఆగస్టు 11, (మన వార్త)** ఆత్మరక్షణ కోసం మహిళలు కరాటే విద్యను నేర్చుకోవడం ఈ రోజుల్లో తప్పని సరని డీజీపీ డాక్టర్ సౌమ్య మిశ్రా పేర్కొన్నారు. ఈ మేరకు జీవిఆర్ కరాటే అకాడమీలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ నెల 4వ తేదీన బెంగళూరులో జరిగిన 11వ షోటోఖాన్ జాతీయ కరాటే పోటీలలో బంగారు,రజత పథకాలతో పాటు చాంపియన్ సిప్ కప్ ను గెలిచి తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింప జేసిన జీవిఆర్ కరాటే విద్యార్థులను సౌమ్య మిశ్రా ప్రత్యేకంగా అభినందించారు. 19 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనగా వారిలో 12 మంది బాలికలు,7 మంది బాలురు ఉన్నారు. ఇందులో బ్లాక్ బెల్ట్ అండర్ 19 సీనియర్ బాలికల విభాగంలో అమృతరెడ్డి కటా విభాగంలో బంగారు పతకం,కుమితి భాగంలో బంగారు పతకం,అండర్ 18 బాలికల 60 కేజీల విభాగంలో యోగిని కటా బంగారు పతకం, కుమితి విభాగంలో బంగారు పతకం,50 కేజీల కటా విభాగంలో షైనీ బంగారు పతకం, కుమితి విభాగంలో బంగారు పతకం,అండర్ 16 బాలికల 60 కేజీల విభాగంలో గణ సంతోషినిరెడ్డి కటా విభాగంలో బంగారు పతకం,కుమితి విభాగంలో బంగారు పతకం,55 కేజీల విభాగంలో నిధివర్మ కటా విభాగంలో బంగారు పతకం. చదువుతోపాటు ఆటపాటలు కూడా అవసరమన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రోత్సహించబడినప్పుడే వారి లోపల ఉన్న ప్రతిభ వెలికి తీసినవాళ్ళమౌతామన్నారు,దీనికి ప్రధాన పాత్ర వహించవలసింది తల్లిదండ్రులు మాత్రమే అని అన్నారు. జివిఆర్ కరాటే అకాడమీ ద్వారా ఎంతో మంది నైపుణ్యం కలిగిన విద్యార్థులను సమాజానికి అందించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్.గోపాల్ రెడ్డి, నర్సింగ్ రావు, కరీం, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జిరాక్స్ అండ్ ఆన్లైన్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**శంకరపట్నం,ఆగస్ట్ 11(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** జిరాక్స్ అండ్ ఆన్లైన్ సెంటర్ ను మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం ప్రారంభించారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో మొలంగూర్ గ్రామానికి చెందిన మోరె సుదర్శన్ కేశవపట్నంలో అక్షయ ఆన్లైన్ అండ్ జిరాక్స్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేను ఆహ్వానించగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై ప్రారంభించారు. అంతకుముందు కొత్తగట్టులో శ్రీ మత్స్య గిరింద్ర స్వామి దేవాలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి నూతన గృహప్రవేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, బొజ్జ చంద్రమౌళి, మొలంగూరి సదానందం,నేరెళ్ల సంతోష్, రాయిని రమేష్, రాజ కొమురయ్య,గాజుల శ్రీనివాస్, జనగాం రాజయ్య, కాలేశి రాకేష్, సముద్రాల సంపత్,మోరె పోచయ్య,ఎండి అయాన్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వయస్సు లోనే బిగ్గెస్ట్ సూపర్ స్టార్ స్టేటస్ ని అందుకున్న జూనియర్ ఎన్టీఆర్...



**మన వార్త** ఎన్టీఆర్ సినిమా వచ్చిందంటే మాస్ ఆడియన్స్ లో ఒక జాతర ని తలపించే వాతావరణం ఏర్పడడం సర్వ సాధారణమైన విషయం అనే సంగతి మన అందరికీ తెలిసిందే. చిన్న వయస్సు లోనే బిగ్గెస్ట్ సూపర్ స్టార్ స్టేటస్ ని అందుకున్న జూనియర్ ఎన్టీఆర్, ఏడాదికి రెండు మూడు సినిమాలు కచ్చితంగా చేసేవాడు. అలాంటి ఎన్టీఆర్ 'అరవింద సమేత' చిత్రం తర్వాత భారీ గ్యాప్ ఇచ్చాడు. మధ్యలో ౘ%===% వచ్చినప్పటికీ కూడా అది సోలో సినిమా కాకపోవడం తో ఎన్టీఆర్ అభిమానుల ఆకలి పూర్తిగా తీరలేదు. ఇప్పుడు చాలా కాలం తర్వాత ఆయన నుండి సోలో చిత్రం గా 'దేవర' విడుదల కాబోతుంది. కొరటాల శివ దర్శకత్వం లో తెరకెక్కిన ఈ సినిమా పై అభిమానుల్లోనే కాదు, ప్రేక్షకుల్లో కూడా అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఇటీవలే ఈ సినిమా నుండి విడుదలైన రెండు పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. టీజర్ కి కూడా తెలుగు, హిందీ, తమిళ భాషల్లో మంచి రీచ్ వచ్చింది. ఇకపోతే ఈ సినిమాకి సినిమాటోగ్రాఫర్ గా పని చేస్తున్న రత్నవేలు అభిమానులకు కిక్ ని ఇచ్చే వార్త ఒకటి చెప్పాడు. ఆయన మాట్లాడుతూ ' ప్రస్తుతం ఈ సినిమాకి సంబంధించిన ఓపెనింగ్ సాంగ్ ని షూట్ చేస్తున్నాం. ఎన్టీఆర్ నుండి అభిమానులు ఎలాంటి డ్యాన్స్ స్టెప్స్ ఉండాలని కోరుకుంటారో, అలాంటి స్టెప్స్ ఈ పాటలో ఉండబోతున్నాయి. ఈ పాట కి సంబంధించిన లిరికల్ వీడియో సాంగ్ త్వరలోనే విడుదల కానుంది.